హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే, తదితరులు

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి - బొమ్మనహాల్

మండలంలోని నేమకల్లు గ్రామంలో శనివారం నిర్వహించనున్న ముఖ్యమంత్రి పర్యటనా ఏర్పాట్లను రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు శుక్రవారం పరిశీలించారు. గ్రామంలోని హెలిప్యాడ్ స్థలాన్ని, నేమకల్లు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాన్ని, నేమకల్లులో గ్రామసభ నిర్వహించే ప్రాంతాన్ని పరిశీలించిన వారు అక్కడి ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఈ గ్రామంలో పర్యటిస్తున్న నేపథ్యంలో గ్రామాభివృద్ధికి, అభివృద్ధి పనులను సిఎం ప్రకటించే అవకాశం ఉందని అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినిచేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ నేమకల్ గ్రామ రూపురేఖలు ఇప్పటికే మారాయని రాబోవు రోజుల్లో ప్రజల ఆశలు ఆలోచనలకు అనుకూలంగా ముఖ్యమంత్రి వరాలు ఇస్తారని ఆశాభావం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ష్.. ఎక్కడి వారక్కడే గప్‌చుప్ ...

నగరపాలికలో హెచ్చుమీరిన అక్రమాలు

ఇంజినీరింగ్ విభాగంలో అధికారుల అడ్డగోలు పనులు

తప్పులు చేస్తున్నా సరిదిద్దే వారు కరువు

అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయం

ప్రజాశక్తి - అనంతపురం కార్పొరేషన్

అనంతపురం మున్సిపాలిటీలో తప్పులపై తప్పులు చేస్తున్నా వాటిని సరిదిద్దే వారు లేకపోవడంతో ఎక్కడి దొంగలు అక్కడే గప్ చిప్ అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ అధికారుల స్థాయిలో కిందిస్థాయి సిబ్బంది ఉద్యోగులు చేసే పొరపాట్లను సరిదిద్ది ఇంజనీరింగ్ విభాగాన్ని ప్రగతి పథంలో నడపాల్సిన అధికారులే అడ్డగోలు వ్యవహారాలు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఉద్యోగ వర్గాల్లో వినపడుతున్నాయి.

సాధారణంగా పనుల నిర్వహణ టెండర్లు నిర్వహించిన తర్వాత జరుగుతుంది. పనికి సంబంధించి టెండరు దక్కించుకున్న కాంట్రాక్టర్‌కు అగ్రిమెంటు వర్కర్ ఆర్డర్ ఇచ్చిన తర్వాతనే పనులు ప్రారంభిస్తారు, అయితే ఇవేవీ ఈ పద్ధతులు పాటించకుండా అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన తర్వాత టెండర్లను నిర్వహించే పద్ధతులకు ఇక్కడ నాందిపలికారని ఉద్యోగ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఇలాంటి పద్ధతులు వలన అక్రమాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఇదే మాదిరిగా అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో ఒక ముఖ్య నేత ఇంటిముందు సిమెంట్ రోడ్డును టెండర్లు పిలవకనే చేపట్టి అప్పటి ఎగ్జిక్యూటివ్ అథారిటీ నిర్వాకంతో పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ బిల్లుల కోసం ఆరేడు సంవత్సరాలు ఎదురుచూడాల్సి వచ్చింది. టెండర్లు నిర్వహించకనే పనులు చేపట్టడంతో ఎం బుక్కును సైతం రికార్డు చేయకుండా నిలిపివేశారు. దీంతో అప్పటి ప్రభుత్వం అండ చూసుకొని పనులు చేసిన కాంట్రాక్టర్ నోట్లో వేలు పెట్టుకుని లక్షలాది రూపాయలు బిల్లులకై ఏడు సంవత్సరాలు ఎదురు చూడాల్సి వచ్చింది. అదే ఎగ్జిక్యూటివ్ అథారిటీ అదే ముఖ్యనేతకు సంబంధించి పొరుగున మున్సిపాలిటీలో టెండర్ లేకుండానే పనులు చేయించి ఆ నియోజకవర్గ ముఖ్య నేత చీత్కారాలకు గురై అక్కడ నుంచి బదిలీ చేయించుకుని ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చింది ప్రస్తుతం అదే బాటలో కొందరు ఎగ్జిక్యూటివ్ అధికారులు వ్యవహరిస్తున్నారని ఉద్యోగ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. నిబంధన ప్రకారం అర్హత కలిగిన వారికి టెండరు దక్కకుండా చేయడానికి అనర్హులను ఎంపిక చేసి వారికి టెండర్లు కట్టబెట్టాలన్న స్థాయికి దిగజారడాన్ని బట్టి చూస్తే కాసుల కోసం ఎంతటికైనా దిగజారుతారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సెప్టెంబర్ నెలలో నిర్వహించిన థర్డ్ పార్టీ కంట్రోల్ టెస్ట్ తెరవాల్సి ఉంది. ఇందులో టెండర్ నిబంధన ప్రకారం టెండర్ దారులు ఒకరికే అర్హత ఉన్నట్లు తెలియవచ్చింది. అయితే అర్హత కలిగిన వారి కన్నా అనర్హులకే టెండర్ దక్కేలా చూడటానికి ఫస్ట్ టెండర్ షెడ్యూల్ లోని నిబంధనను మార్చివేసి రెండోసారి ఎక్స్‌టెన్షన్ ఆఫ్ ఇంట్రెస్ట్ టెండరును గుట్టు చప్పుడు కాకుండా ప్రచురణకు కేటాయించినట్లు సమాచారం. మొదటిసారి టెండర్లు షెడ్యూల్లో కనబరిచిన నిబంధనలను దక్కేలా చూడటానికి సివిల్ వర్క్స్ లో సీనియారిటీ ప్రాతిపదికను ఐదు సంవత్సరాలకు కుదించారు. సాధారణంగా 10 సంవత్సరాల అర్హత కలిగిన వారికే టెండర్‌లో పాల్గొనే అర్హత ఉంది. అయితే పది సంవత్సరాల అనుభవం లేకున్నా కేవలం తమకు అనుకూలంగా ఉంటారన్న కారణంగా కాసుల కక్కుర్తితో నిబంధనలను కుదించి వేశారన్న చర్చ ఉద్యోగ వర్గాలలో నడుస్తోంది. ఇందుకు గల ప్రధాన కారణం ఇంతకు ముందు వీరు పని చేసిన మున్సిపల్ కార్పొరేషన్ లో వీరికి ఈ అధికారులకు సన్నిహితులు కావటమేనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రెండవసారి టెండరులో సూపరిండెంట్ ఇంజనీర్ ప్రమేయం ఎక్కడా లేకుండా చూడటంలో ఎగ్జిక్యూటివ్ అథారిటీలు సఫలీకృతులయ్యారని అధికార వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. దీనికి తగ్గట్టు వీరి అవినీతి అక్రమాలకు వ్యతిరేకించే వ్యక్తి ఇంజనీరింగ్ అధికారి కావటంతో ఆయన ప్రమేయం లేకుండానే ఈ తతంగాన్ని ఎగ్జిక్యూటివ్ అథారిటీలు నడిపారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. మొదటిసారి పిలిచిన టెండర్‌లో సూపరెండెంట్ ఇంజనీరింగ్ సూర్యనారాయణ పేరు, టెక్నికల్ ఆఫీసర్ రామ్మోహన్ పేరు వారి ఫోన్ నెంబర్లతో సహా కాంటాక్ట్ చేయాలని ప్రచురించారు. దీనిద్వారా సూపరిండెంట్ ఇంజనీర్ ఆధ్వర్యంలోనే టెండర్లు జరిగేలా చూడటం జరిగింది. అయితే ఆ టెండర్ బాక్స్‌ను ఓపెన్ చేయకూడదని ఓ ముఖ్య నేత మౌఖిక ఆదేశాలతోఉన్నతాధికారి మిన్నకుండిపోయినట్లు సమాచారం. అయితే రెండవసారి టెండరులో సూపరిండెంట్ ఇంజనీరింగ్ అధికారి పేరుకనపరచకపోవటం కేవలం ఎగ్జిక్యూటివ్ అథారిటీల ఫోన్ నెంబర్లు మాత్రమే పేర్లు లేకుండా ప్రచురింప చేయటం చూస్తే ఏదో మతలబు జరిగిందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎగ్జిక్యూటివ్ అథారిటీల అక్రమ కార్యకలాపాలు చూస్తూ ఉండలేకనే ఆ ఉన్నతాధికారి వీఆర్ఎస్‌లోకి వెళ్తున్నారన్న వ్యాఖ్యానాలు ఉద్యోగ వర్గాల్లో వినపడుతున్నాయి. దీన్నిబట్టి చూస్తే ఇంజనీరింగ్ విభాగంలో ఉన్నతాధికారిని పక్కనపెట్టి ఎగ్జిక్యూటివ్ అథారిటీలు కుమ్మక్కై వ్యవహరిస్తున్నారా అన్న సందేహం కలుగుతోంది. అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ లోని ఇంజనీరింగ్ విభాగంలో జరుగుతున్న అడ్డగోలు వ్యవహారాలు చూస్తే అధికార యంత్రాంగం అడ్డగోలు వ్యవహారాలు జరిపే విషయంలో నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు పడుతున్నాయి.

మున్సిపల్ కార్పొరేషన్‌లో జరిగే అవినీతిని అరికడతామని అక్రమాలు సహించబోమని ప్రకటనలు గుప్పించే ముఖ్యనేత సైతం వీరికి కొమ్ము కాస్తున్నారా అన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి అడ్డగోలు వ్యవహారాలు వల్ల అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిష్ట మసకబారటమే కాక భవిష్యత్తులో జరిగే ఆడిటింగ్ అకౌంటింగ్ వ్యవహారాల్లో అధికారుల అవినీతి బహిర్గతమయ్యే అవకాశాలు ఉన్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందన్న ఆరోపణలు వినపడుతున్నాయి. అంతేకాక లక్షలాది రూపాయల ప్రజాధనం యదేచ్ఛగా దుర్వినియోగం అయ్యేలా కార్పొరేషన్ అధికారులు వ్యవహార శైలి కనబడుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్‌లో జరిగే అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు లోపిస్తే లక్షలాది రూపాయల ప్రభుత్వ ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది. అటు పాలకవర్గం ఇటు ముఖ్య నేత వివిధ పార్టీలకు చెందిన వారు కావడంతో అడ్డగోలు వ్యవహారాలకు ఇంజనీరింగ్ అధికారులు తెరలేపారన్న ఆరోపణలు సైతం విన్పిస్తున్నాయి. ఇదే గనక నిజమైతే నగరంలో నాణ్యత ప్రమాణాల మేరకు జరిగే అభివృద్ధి పనులకు తిలోదకాలు ఇచ్చినట్లు అవుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

జాతీయస్థాయి పోటీలకు ముద్దిరెడ్డిపల్లి విద్యార్థి

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం మున్సిపల్ పరిధిలోని ముద్దిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి గోకుల్ చరణ్ నాయక్ రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి వాలీబాల్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం సుధామణి, ఫిజికల్ డైరెక్టర్ సురేష్ కుమార్ తెలిపారు. ఇటీవల ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బరేలీలో జరిగిన జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. అలాగే 9వ తరగతి విద్యార్థి శ్రీ చరణ్ జాతీయ స్థాయికి గ్రాప్లింగ్ (కుస్తీ) పోటీలకు ఎంపికై ఈనెల 18 నుండి 20 వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్‌లో జరిగిన జాతీయ పోటీలలో పాల్గొన్నట్లు చెప్పారు. రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో అనంతపురంలో జరిగిన పోటీలలో ఎనిమిదో తరగతి విద్యార్థి శోభన్ రాష్ట్రస్థాయిలో పాల్గొనిసిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు. పాఠశాలకు చెందిన ఈ ముగ్గురు క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధామణి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సురేష్ కుమార్, స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ చైర్మన్ ప్రకాష్, ఇతర కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు అభినందించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి-హిందూపురం

ఎక్కడ చూసిన సైబర్ నేరాలు ఎక్కువ అవుతున్నాయని ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, న్యాయవాదులు విద్యార్థినులకు సూచించారు. శుక్రవారం పట్టణంలోని ఎన్ఎస్ పిఆర్ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగపు ఆధ్వర్యంలో సామాజిక మాధ్యమాల దుర్వినియోగం- యువతపై సైబర్ నేరాల ప్రభావం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ప్రగతి అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, గవర్నమెంట్ ప్లీడర్ జి శ్రీనివాసరెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్ జిఆర్. సిద్ధు, అదనపు గవర్నమెంట్ ప్లీడర్ ఆర్ సుదర్శన్, న్యాయవాదులు సంతోషిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతు డిజిటల్ అరెస్ట్ పేరుతో సైబర్ నేరగాళ్లు సృష్టించే ప్రలోభాల్ని, పన్నాగాన్ని ధైర్యంగా తిప్పి కొట్టాలన్నారు. తమ వ్యక్తిగత వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరితోనూ పంచుకోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు యశోదా దేవి, హేమా, మారుతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ బి.నరసింహులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

వికలాంగులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి : కలెక్టర్

ప్రజాశక్తి -ధర్మవరం రూరల్

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

వికలాంగులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ ఆదేశించారు. పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయ సమీపంలో నిర్వహిస్తున్న జిల్లా విభిన్న ప్రతిభావంతుల పాఠశాలను శుక్రవారం కలెక్టర్ తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ సమాజంలోని పిల్లలందరితో పాటు విభిన్న ప్రతిభావంతులను తయారు చేయాలన్నారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ ఉంచి వారికి సరైన బోధన అందివ్వాలన్నారు. వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, వారి సమస్యలకు తగ్గట్టుగా ప్రభుత్వం ద్వారా ఉపకరణాలు అందజేస్తామన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించి స్కిల్ డెవలప్మెంట్ హబ్ కేంద్రం ఏర్పాటు కోసం గదులను పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్‌డివో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, ప్రిన్సిపల్ సురేష్‌బాబు, విద్య, వైద్య శాఖల అధికారులు ఉన్నారు.

ఈవీఎం గోడౌన్ల తనిఖీ : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు భద్రపరిచే గోడౌన్‌ను కలెక్టర్ టిఎస్.చేతన్ తనిఖీ చేశారు. గోడౌన్‌కు వేసిన సీల్, ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్‌లు భద్రపరిచిన గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదిక పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవీఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్‌డిఒ మహేష్, ఇన్‌ఛార్జి తహశీల్దార్ సురేష్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎంఆర్.ఖయ్యూం, బిజెపి ప్రతినిధి చంద్రశేఖర్, టిడిపి, బీఎస్పీ ప్రతినిధులు ఉన్నారు.

మడకశిరలో కిరాతకం

8వ తరగతి విద్యార్థి దారుణ హత్య

మేనమామే హంతకుడు

ప్రజాశక్తి - మడకశిర

మడకశిర మండలంలో ఎనిమిదేళ్ల బాలుడికి అత్యంత కిరాతకంగా హతమార్చారు. సొంత మేనమామే అల్లుడిని అత్యంత కిరాతంగా బ్లేడుతో గొంతుకోసి హతమార్చాడు. అనంతరం తనకేమీ తెలియనట్లు బాలుడి కుటుంబసభ్యులతో కలసి తమ పిల్లవాడు కన్పించలేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేయడానికి పోలీసుస్టేషన్‌కు వెళ్లాడు. అతని వ్యవహార్‌శైలిపై అనుమానం వచ్చిన పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం బయట పడింది. తానే హత్య చేసినట్లు అంగీకరించాడు. ఈ హత్యకు కుటుంబసమస్యలే కారణమన్నట్లు తెలుస్తోంది. బాలుడి హత్య ఈఘటనకు సంబందించి పోలీసులు, బాధితులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు....

మడకశిర మండలంలోని డి. అచ్చంపల్లికి చెందిన పుష్పలత, వెంకటేష్ అనే దంపతుల 13 సంవత్సరాల చేతన్ సమీపంలోని అమిదాలగొంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. గురువారం పాఠశాలకు వెళ్లిన చేతన్‌ను అతని మేనమామ అశోక్ గురువారం పాఠశాలకు వెళ్లి తన అల్లుడు

విద్యార్థి చేతన్ (ఫైల్‌ఫొటో)

చేతన్‌ను మాయమాటలు చెప్పి తీసుకెళ్లాడు. అక్కడి నుంచి కర్నాటక ప్రాంతానికి తీసుకెళ్లాడు. ముందుగా వేసుకున్న పథకం ప్రకారం కొందరు స్నేహితులతో కలసి చేతన్‌ను రెండు చేతులు కట్టివేసి బ్లేడుతో గొంతుకోసం హతమార్చాడు. అనంతరం తనకేమి తెలియదన్నట్లుగా ఇంటికి వచ్చి చేతన్ తల్లిదండ్రులతో కలసి తమ పిల్లవాడు కన్పించలేదని పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులకు అశోక్ వ్యవహరిస్తున్న వైఖరిపై అనుమానం వచ్చింది. దీంతో అతడిని అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారణ చేపట్టారు. దీంతో అశోక్ నేరం అంగీకరించాడు. తానే చేతన్‌ను కర్నాటకకు తీసుకెళ్లి చేతులు కట్టివేసి బ్లేడుతో గొంతుకోసి హత్యచేసినట్లు అంగీకరించాడు. ఈ మేరకు పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు.

కుటుంబకలహాలతోనే హత్య : అచ్చంపల్లికి చెందిన 8వ తరగతి విద్యార్థి చేతన్ హత్య కుటుంబకలహాల నేపథ్యంలో జరిగిందని

అటవీప్రాంతంలో చేతన్ మృతదేహం

ఎస్పీ రత్న వెల్లడించారు. శుక్రవారం పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థి హత్యకు కుటుంబకలహాలేనని తెలుస్తోందన్నారు. మృతుడి మేనమామ అశోక్ మీద అనుమానం రావడంతో అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా అసలు నిజం బయట పడిందని అన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, సిఐలు రాగిరి రామయ్య, రాజకుమార్, పోలీసులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం : ఎమ్మెల్యే

8వ తరగతి విద్యార్థి చేతన్ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అన్నారు. చేతన్ హత్య బాధాకరమన్నారు. నియోజకవర్గంలో ఇలాంటి దుర్మార్గపు సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బాలుడి హత్య కేసును 12 గంటల్లో ఛేదించిన ఎస్పీ, డీఎస్పీ, సిఐలు, పోలీసులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.

పారిశ్రామికవేత్తలుగా మహిళలు..

సొంతూర్లోనే ఆదాయం ఆర్జించేలా యువతకు ప్రోత్సాహం

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

శిలాఫలాకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సవిత, తదితరులు

ప్రజాశక్తి-పెనుకొండ

సొంతూరులో ఉండి యువత ఆదాయం ఆర్జించేలా ఎంఎస్ఎంఈలు, బీసీ కార్పొరేషన్ల ద్వారా యూనిట్లు ఏర్పాటు చేయనున్నామని, మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర బీసీసంక్షేమ, చేనేత, జౌళి ఇడబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. పెనుకొండ నియోజక వర్గ వ్యాప్తంగా రూ.72 కోట్లతో ఒహెచ్ఆర్ తాగునీటి ట్యాంకులు ఏర్పాటు చేయనున్నామన్నారు. వచ్చే ఏడాది నుంచి నియోజక వర్గంలో ఐటిఐ తరగతులు ప్రారంభించనున్నామని వెల్లడించారు. పెనుకొండ మండలం రాంపురం పంచాయతీ కొండంపల్లిలో రూ.30లక్షలతో నిర్మించ తలపెట్టిన ఓహెచ్ఆర్ తాగునీటి ట్యాంకు నిర్మాణానికి మంత్రి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడుతూ కొండంపల్లిలో తాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. నియోజక వర్గ వ్యాప్తంగా రూ.72 కోట్లతో 147 ఓఆర్‌హెచ్ తాగునీటి ట్యాంకులు నిర్మించనున్నట్లు తెలిపారు. నియోజక వర్గ వ్యాప్తంగా గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. కియా పరిశ్రమకు నైపుణ్యం కలిగిన ఉద్యోగులు అవసరం ఉందని, దీన్ని దృష్టిలో పెట్టుకుని ఆయా ట్రేడ్‌ల్లో నైపుణ్యం కలిగేలా ఐటిఐ నెలకొల్పనున్నట్లు మంత్రి తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఐటిఐ తరగతులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. .

మోడల్ పంచాయతీగా రాంపురం

గడిచిన ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ ఇచ్చిన రాంపురం పంచాయతీ వాసులకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే పంచాయతీని దత్తత తీసుకున్నామని, దీనిలో భాగంగా పలు అభివృద్ధి పనులు ప్రాధాన్యతాపరంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే నియోజక వర్గంతో పాటు పంచాయతీలోనూ సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టామన్నారు. రాంపురం పంచాయతీని మోడల్ పంచాయతీగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు.

పారిశ్రామిక వేత్తలుగా మహిళలు

ఎన్టీఆర్, సీఎం చంద్రబాబునాయుడు మహిళా పక్షపాతులని మంత్రి సవిత తెలిపారు. తమ పాలనలో మహిళల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. గడిచిన ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు అయిదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. దీనిలో భాగంగా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే కార్యక్రమానికి సిఎం చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారన్నారు. ఇందుకోసం ఎంఎస్ఎంఇలు, బీసీ కార్పొరేషన్ల ద్వారా మహిళలతో యూనిట్ల ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల మంది మహిళలకు టైలరింగ్ శిక్షణ అందజేసి, కుట్టుమిషన్ అందజేయనున్నామన్నారు. యువత ఎక్కడికో వెళ్లి ఉద్యోగాలు చేసే బదులు, సొంతూర్లోనే ఉండి...ఆదాయం ఆర్జించేలా స్వయం ఉపాధి పథకాలు అమలు చేయనున్నామన్నారు.

పంచాయతీలకు నిధుల వరద

జగన్ రెడ్డి పాలనలో పంచాయతీలు దివాళా తీశాయని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. పోయిన బల్బు కూడా మార్చుకోలేని దుస్థితిలో సర్పంచులు ఉండేవారన్నారు. చివరికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను కూడా జగన్ పక్కదారి పట్టించారని విమర్శించారు. సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తరవాత పంచాయతీలకు నిధులు వరదలా వచ్చి పడుతున్నాయన్నారు. గడిచిన 5 నెలలలో కాలంలోనే వేల కోట్ల రూపాయలను పంచాయతీలకు అందజేశారన్నారు. రాబోయే కాలంలోనూ ఇదే రీతిలో పంచాయతీలకు నిధులు అందజేయనున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఐటిఐ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-హిందూపురం

ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని శ్రీకంఠాపురం ప్రభుత్వ ఐటిఐ కళాశాలను ఎస్ఎఫ్ఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాబావలి మాట్లాడుతూ, ప్రభుత్వ ఐటిఐలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. కళాశాలలో అర్హత కలిగిన ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకాన్ని వర్తింప చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శికి మాతృవియోగం

పరామర్శించిన సిపిఎం రెండు జిల్లాల కార్యదర్శులు

ప్రజాశక్తి -పెనుకొండ టౌన్

సిపిఎం అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాతృమూర్తి గంగమ్మ గురువారం మృతిచెందింది. అనారోగ్యంతో బాధపడుతున్న గంగమ్మ పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని తిమ్మాపురంలోని తమ స్వగృహంలో మృతిచెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్, సిపిఎం సత్యసాయి జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇఎస్ వెంకటేష్ , జిల్లా కమిటీ సభ్యులు దిల్షాద్ , జంగాలపల్లి పెద్దన్న , సిపిఎం జిల్లా కార్యలయ కార్యదర్శి సిద్దు , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి సాకే వెంకటేష్ , జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత , వెంకట్రాముడు , నారాయణ , కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జ్యోతమ్మ , స్థానికనాయకులు హరి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ మృతదేహాన్కిఇ నివాళులు అర్పిస్తున్న నాయకులు రాంభూపాల్, హరి, ఇంతియాజ్, తదితరులు

రాష్ట్ర సరిహద్దు గ్రామాలపై ప్రత్యేక నిఘా : ఎస్పీ

ఎఆర్ ఎఎస్ఐ షామీర్‌బాషా దంపతులను సన్మానిస్తున్న ఎస్పీ, అధికారులు

ప్రజాశక్తి-గుడిబండ

రాష్ట్ర సరిహద్దు గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని ఎస్పీ వి.రత్న పోలీసు అధికారులను ఆదేశించారు. ఎస్పీ శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఆమె స్టేషన్, రికార్డుల నిర్వహణపై ఆరా తీశారు. రిసెప్షన్ సెంటర్, లాకప్ గదులు, పరిసరాలను పరిశీలించారు. స్టేషన్లకు వచ్చే పిటిషనర్ల పట్ల పోలీసులు మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. విధుల్లో భాగంగా పోలీసులు మెయింటేన్ చేసే ప్రతి రికార్డు పక్కాగా ఉండాలన్నారు. స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో పరిస్థితులపై సిఐ రాజ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సరిహద్దు గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఇసుక, మట్కా, గుట్కా, పేకాట, కర్నాటక మద్యం, బెల్టుషాపులు, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలన్నారు. బాల్యవివాహాలు, సాంఘిక దురాచారాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎస్పీ వెంట మడకశిర సిఐ రాజకుమార్, ఎస్‌బి ఎస్ఐ ప్రదీప్‌కుమార్, పోలీసులు ఉన్నారు.

తల్లిదండ్రుల కష్టాన్ని మరువద్దు : ఎస్పీ

పుట్టపర్తి రూరల్ : తల్లిదండ్రుల కష్టాన్ని ఎప్పుడూ మరవరాదని, ఉద్యోగ విరమణ అనంతరం వారిని బాగా చూసుకోవాలని ఎస్పీ వి.రత్న సూచించారు. ఉద్యోగ విరమణ పొందిన ఎఆర్ ఎఎస్ఐ షామీర్‌బాషా దంపతులను జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో శాలువాలు, పూలమాలతో సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమన్నారు. పోలీస్ శాఖలో అందించిన సేవలు మరవలేమన్నారు. కార్యక్రమంలో ఎస్‌బి సిఐ బాలసుబ్రమణ్యంరెడ్డి, ఆర్ఐలు వలి, మహేష్, డిసిఆర్‌బి సిఐ శ్రీనివాసులు, ఎస్‌బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, ఆర్ఎస్ఐలు వెంకటేశ్వర్లు, వీరన్న, ఎఆర్ ఎఎస్ఐ శ్రీరాములు, పోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన నూతన డీఎస్పీ

పట్టణంలోని మహిళా పోలీస్ స్టేషన్ నూతన డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన బి.ఆదినారాయణ శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ వి.రత్నను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు. ఈయన ఒంగోలు నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఎస్పీ మాట్లాడుతూ వృత్తి పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని, మహిళా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి వారికి న్యాయం జరిగేలా చూడాలని సూచించారు.

సీసీ రోడ్లను నాణ్యతగా చేపట్టాలి : ఎమ్మెల్యే

సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజు, నాయకులు

ప్రజాశక్తి-అగళి

మండలంలో చేపట్టిన సీసీ రోడ్లను నాణ్యతగా సకాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఎంఎస్. రాజు అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఉపాధి హామీ ద్వారా మండల వ్యాప్తంగా రూ. 3 కోట్ల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దీంతో ఎమ్మెల్యే శుక్రవారం రామనపల్లి, కసాపురం గ్రామాల్లో పర్యటించి సీసీ రోడ్ల నాణ్యతను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ స్థానిక నాయకులు, ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సీసీ రోడ్లను నాణ్యతగా ఏర్పాటు చేసేలా పర్యవేక్షించాలన్నారు. కొందరు మహిళలు మాట్లాడుతూ మట్టి తీయకుండానే సీసీ రోడ్డు వేస్తున్నారని, రోడ్డు ఎత్తుగా ఉండడం వల్ల వర్షం నీరు ఇళ్లలోకి వస్తున్నాయని ఫిర్యాదు చేశారు. ఎస్సీ కాలనీలో రోడ్లు వేయడం లేదని ఆ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.

బాలుడి కుటుంబానికి అండగా ఉంటాం

మడకశిర : మండలంలోని అమిదాలగొంది గ్రామంలో 8వ తరగతి విద్యార్థి చేతన్‌ను కిడ్నాప్ చేసి అటవీ ప్రాంతంలో హత్య చేసిన సంఘటన బాధాకరమని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాలుడిని అతి కిరాతకంగా చంపిన దుర్మార్గుల్ని కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నియోజక వర్గంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బాలుడి హత్య కేసును 12 గంటల్లో ఛేదించిన జిల్లా ఎస్పీ, డీఎస్పీ, సీఐలు, పోలీసు యంత్రాంగానికి ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకుందాం

సమావేశంలో పాల్గొన్న ఎపిఎస్‌టిఎ నాయకులు

ప్రజాశక్తి-పెనుకొండ

ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకుందామని ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంవి. కృష్ణారెడ్డి అధ్యక్షతన ఎపి ఎస్‌టిఎ జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాసులు మాట్లాడుతూ 'బడి–బాధ్యత–భవిష్యత్తు' నినాదంతో తమ సంఘం ముందుకెళ్తుందన్నారు. బోధనేతర పనుల తగ్గింపు, 117 జిఒ, సిపిఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ, మధ్యంతర భృతి ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి టి.పుల్లయ్య, సుకుమార్, ఎన్.శ్రీనివాసులు, కిష్టప్ప, వేణుగోపాల్‌రెడ్డి, జిసి.వెంకటేసులు, ఎన్.విజయకుమార్, హెచ్.బాబు, రమేష్, వరప్రసాద్, నాగేంద్ర, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎపిఎస్‌టిఎ జిల్లా గౌరవాధ్యక్షులుగా బి.కృష్ణానాయక్, అధ్యక్షులుగా డి.మారుతిప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సి.నరేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా పూజారి జయకృష్ణ, కోశాధికారిగా హెచ్.ప్రదీప్‌కుమార్, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

పశుసంవర్ధక శాఖ ఎడిపై ఫిర్యాదు

ప్రజాశక్తి-తనకల్లు

మండలంలోని పరాకువాండ్లపల్లి పశువైద్యశాలలో ఎడిగా పనిచేస్తున్న కేశవయ్య రైతు సంఘం, సిపిఎం నాయకులపై దురుసుగా ప్రవర్తించారని ఆ సంఘం నాయకులు శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో పశువులకు అంటు వ్యాధులు సోకుతున్నాయని, వాటి గురించి రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరిన తమను ఎడి అసభ్య పదజాలంతో దూషించాడని వారు ఫిర్యాదు చేశారు. ప్రజల సమస్యలపై పోరాడుతున్న తమను దూషించిన పశుసంవర్ధక శాఖ ఎడిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు బడా సుబ్బిరెడ్డి, వివి.రమణ, శివన్న, వేమన్న, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ కోసం పరిశీలన

ప్రజాశక్తి-సోమందేపల్లి

ఎన్నికల హామీ మేరకు బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదేశాలతో శుక్రవారం జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి హరికృష్ణ, జిల్లా ఉద్యోగ కల్పన అధికారి రాయపరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బిసి హాస్టల్‌ను పరిశీలించారు. నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుద్యోగులకు పలు రంగాల్లో శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో మంత్రి సవిత మండలంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌తో పాటు ఐటిఐ కళాశాల ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం హర్షణీయమన్నారు. వారి వెంట టిడిపి మండల కన్వీనర్ సిద్ధలింగప్ప, వాల్మీకి రాష్ట్ర డైరెక్టర్ డివి ఆంజనేయులు, మాజీ జడ్పిటిసి వెంకటరమణ, తదితరులు ఉన్నారు.

తహశీల్దార్ హఠాన్మరణం బాధాకరం

భరత్‌కుమార్ (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి-పెనుకొండ

తహశీల్దార్ భరత్ హఠాన్మరణం బాధాకరమని మండల రెవెన్యూ అధికారులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారున. అనారోగ్యంతో తహశీల్దార్ భరత్‌కుమార్ మృతి చెందిన నేపథ్యంలో శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు శ్రద్ధాంజలి ఘటించారు. ఆర్ఐ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ భరత్ కుమార్ ఓ గొప్ప అధికారి అని, ఆయన సేవలు మరువలేనివన్నారు. తహశీల్దార్ అనే పదానికి వన్నె తెచ్చారని కొనియాడారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. తహశీల్దార్ కుటుంబానికి అండగా ఉంటామని రెవిన్యూ అధికారులు అన్నారు.

గ్రామాల్లో టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-గోరంట్ల

తెలుగుదేశంపార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆ పార్టీ నాయకులు పచ్చ అశోక్ ఆధ్వర్యంలో మండలంలోని కమ్మవారిపల్లి పంచాయతీలో సభ్యత్వ నమోదు చేయించారు. టిడిపి నాయకులు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సభ్యత్వ నమోదు వల్ల కలిగే ప్రయోజనాలను పార్టీ సానుభూతిపరులు, ప్రజలకు వివరించి సభ్యత్వ నమోదు చేయించారు. ప్రతి ఒక్కరూ టిడిపి సభ్యత్వం పొందాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాయకులు రంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : టిడిపిలో కార్యకర్తల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఉంటుందని ఆ పార్టీ మండల కన్వీనర్ మలిరెడ్డి తెలిపారు. బుక్కపట్నంలో టిడిపి నాయకులు ఇంటింటికీ వెళ్లి సభ్యత్వ నమోదు చేయించారు. కార్యక్రమంలో నాయకులు గంగాధర్, సతీష్ రాయల్, సుధీర్, మంజు, దేవి శెట్టి రామాంజి, షామీర్ తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : మండలంలోని ఆర్.లోచర్ల గ్రామంలో టిడిపి నాయకులు యమన్న సమక్షంలో పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టారున. ఒక్క రోజే దాదాపు 60 సభ్యత్వాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. సభ్యత్వం చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు అంజనప్ప, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

కమ్మవారిపల్లిలో సభ్యత్వ నమోదు చేపట్టిన నాయకులు



లోచర్లలో సభ్యత్వ నమోదు చేపట్టిన నాయకులు

ఖాద్రీశుని ఆలయ ఈవోపై ఎమ్మెల్యేకి ఫిర్యాదు

ప్రజాశక్తి-కదిరి అర్బన్

పట్టణంలోని ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి భజన బృందాలు భక్తి గీతాలు ఆలపిస్తారు. అయితే ఆయా గ్రూపు సభ్యుల సమస్యలు తీవ్ర స్థాయికి చేరి వారు శుక్రవారం ఆలయ ఈవోపై ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌కు ఫిర్యాదు చేశా రు. భజన బృందం యూనియన్ అధ్యక్షులు ఆంజనేయులు, డిఎల్ నరసింహులు, నాగరాజు, శంకర, దొడ్డెప్ప, శుక్ర, శనివారాల్లో హరినామ సంకీర్తన ఖాద్రి సన్నిధిలో చేపడుతున్నామన్నారు. ఆలయ ఈవో నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా భజన బృందాల పట్ల చులకనగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే ఆలయ ఈవో శ్రీనివాస్‌రెడ్డికి ఫోన్ చేసి భజన బృందం సభ్యులకు మైకులు, అన్నదానం, స్వామి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యేని దాదాపు వంద మంది భజన బృందం సభ్యులు కలిశారు.

గర్భిణులకు పౌష్టికాహారం అందజేత

ప్రజాశక్తి-సోమందేపల్లి

తొగటవీర క్షత్రియ సంఘం అధ్యక్షులు సిసి.హరిదాస్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు ఉచితంగా పౌష్టికాహారం అందజేశారు. వైద్యులు హరికుమార్, ఓంకార్ మాట్లాడుతూ మండలంలోని సుదూర ప్రాంతాల నుంచి గర్భిణులు వైద్య పరీక్షల కోసం పిహెచ్‌సికి వస్తారన్నారు. వారికి వేళకు పౌష్టికాహారం అందించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం లో రామంజి, అమర్నాథ్, పల్లా నరసింహ, గట్టా మహేంద్ర, రంగనగోపాల్, పామిశెట్టి ఈశ్వర్ పాల్గొన్నారు.

పిహెచ్‌సి తనిఖీ

ప్రజాశక్తి-నల్లచెరువు

నోడల్ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్ వీరమ్మ శుక్రవారం స్థానిక పిహెచ్‌సిని సందర్శించి ల్యాబ్, ఓపీ, ఫార్మసీ, తదితర విభాగాలను తనిఖీ చేశారు. ప్రసవాలు, రక్తపూతల పరీక్షలు, మందుల పంపిణీ, వ్యాధి నిరోధక టీకాల గురించి పరిశీలించి నోట్ చేసుకున్నారు. ప్రజలకు వైద్య సేవలు మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వైద్యాధికారి, సిబ్బందికి వివరించారు. అనంతరం పిహెచ్‌సి పరిసరాలను పరిశీలించారు. ఆమె వెంట వైద్యాధికారిణి కల్పన, సిహెచ్ఒ రామచంద్రారెడ్డి, ఫార్మాసిస్ట్ చిన్నయ్య, ల్యాబ్ టెక్నీషియన్ శంకర్, ఎఎన్ఎంలు మంజుల, శోభ, హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాసరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, ఎఫ్ఎన్ఒ శ్రావణి, ఓపీ సిబ్బంది ఉన్నారు.

'గురజాడ'కు నివాళి

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

ప్రముఖ తెలుగు కవి, రచయిత గురజాడ అప్పారావు వర్ధంతి సందర్భంగా శుక్రవారం పట్టణం లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఐద్వా జిల్లా కార్యదర్శి నాగమణి, ప్రిన్సిపల్ జెవి.సురేష్‌బాబు హాజరై మాట్లాడారు. గురజాడ తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అర్థమయ్యేలా వాడుక భాషలో అనేక రచనలు చేశారన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున జిల్లా ఉపాధ్యక్షులు కనుమ దామోదర్, హరి పాల్గొన్నారు.

సభలో ప్రసంగిస్తున్న ప్రిన్సిపల్ సురేష్‌బాబు

కనకదాస విగ్రహ ఏర్పాటుకు ఎంపీ భూమిపూజ

కనకదాస జయంతి సభలో పాల్గొన్న ఎంపి పార్థసారథి

ప్రజాశక్తి-చిలమత్తూరు

మండలంలోని పెద్దనపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన కనకదాస జయంతి కార్యక్రమానికి ఎంపీ పార్థసారథి ముఖ్యఅతిథిగా హాజరై కనకదాస విగ్రహ ఏర్పాటు కోసం భూమిపూజ చేశారు. ఎంపీ మాట్లాడుతూ విగ్రహ ఏర్పాటు కోసం విశ్రాంత ఎంఇఒ శ్రీరాములు, వారి కుటుంబ సభ్యులు సుమారు 4 సెంట్ల స్థలం విరాళంగా ఇచ్చారని వారిని అభినందించారు. గ్రామంలో రామాలయం నిర్మాణానికి రూ. 15 లక్షలు ఇస్తానని ప్రకటించారు. కోడూరు తోపులో అర్ధాంతరంగా ఆగిన కళ్యాణ మండపం పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలయ్య పిఎ బాలజీ, టిడిపి మండల కన్వీనర్ రంగారెడ్డి, నాయకులు నందీశప్ప, శేఖర్, బేకరీ గంగాధర్, విజయ్, మల్లికార్జున, కురుబ సంఘం నాయకులు ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

మంత్రికి 104 ఉద్యోగుల వినతి

సిఎం సహాయ నిధి చెక్కు అందజేస్తున్న మంత్రి సవిత

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం 104 ఉద్యోగులు మంత్రి సవితకు వారి సమస్యలు వివరించి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా నిర్వహించాలన్నారు. సకాలంలో వేతనాలు చెల్లించాలని, 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్లు, డిఈఒకు జిఒ–7 ద్వారా వేతనాలు ఇవ్వాలని, అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్ తిరిగి చెల్లించాలని, స్లాబ్ సిస్టం అమలు చేయాలని, ఇన్సూరెన్స్ చేయించాలని, యాజమాన్యం నుంచి బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీపతి, జనార్ధన్, పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ

పరిగి : మండలంలోని సుబ్బరాయన పల్లికి చెందిన ఉప్పర గంగాధరప్ప 3 నెలల క్రితం తీవ్ర కడుపు నొప్పితో బెంగళూరులోని ఓ ఆసుపత్రిలో చేరాడు. అతడికి అపెండిస్ సమస్య ఉండడంతో వైద్యులు శస్త్రచికిత్స చేశారు. ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటుండగా సిఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. దీంతో గంగాధరప్పకు రూ. 30,785 మంజూరవగా శుక్రవారం మంత్రి సవిత తన కార్యాలయంలో స్థానిక నాయకుల సమక్షంలో చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సత్యనారాయణ, సర్పంచి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సహజం

ప్రజాశక్తి-సోమందేపల్లి

ఏ ప్రభుత్వ ఉద్యోగికైనా ఉద్యోగ విరమణ తప్పదని ఎంపిడిఒ మమతాదేవి, ఎంఇఒ అంజి నాయక్ తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పని చేసే అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ మురళి శుక్రవా రం ఉద్యోగ విరమణ పొందారు. దీంతో కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కార్యాలయంలో మురళిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఈఓఆర్‌డి లక్ష్మీనరసమ్మ, ఉపాధి ఎపిఒ సోమశేఖర్ రెడ్డి, వెలుగు ఎపిఒ మదన్‌మోహన్, పంచాయతీ కార్యదర్శులు శాంతి, నిర్మల, శారద, కృష్ణప్రసాద్, రామాంజనేయులు, ఉద్యోగులు భీమలింగ పాల్గొన్నారు.

'పంటనీరు ప్రణాళిక'పై అవగాహన

ప్రజాశక్తి-తలుపుల

మండలంలోని గొల్లపల్లితండా గ్రామపంచాయతీలోని ఏపులపల్లి గ్రామంలో శుక్రవారం సిఎస్ఎ సంస్థ ఆధ్వర్యంలో పంట నీరు ప్రణాళికపై రైతులకు అవగాహన కల్పించారు. రాష్ట్ర కోఆర్డినేటర్ కె.ఆదినారాయణ, డాక్టర్ ఉమామహేశ్వరరావు రైతులకు పలు సూచనలు చేశారు. ఎన్ఎఫ్‌సి శ్యామల ప్రకృతి వ్యవసాయంపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో సిఆర్పి పుష్ప, కెవి.రమణ, కె.లక్ష్మీదేవి, సుజిత, శారద, అనూష, రైతులు పాల్గొన్నారు.

రాష్ట్ర పిఆర్ కమిషనర్‌కు వినతి

రాష్ట్ర పిఆర్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న రమణారెడ్డి

ప్రజాశక్తి-నల్లచెరువు

విజయవాడలో శుక్రవారం ఎంపీపీలతో సమావేశం నిర్వహించారు. అందులో ఎంపిపి, ఎంపిటిసి సభ్యుల సమస్యలపై ఎంపిపిల రాష్ట్ర అధ్యక్షులు హనుమంతురావు, ప్రధాన కార్యదర్శి రమణరెడ్డి రాష్ట్ర పంచాయతీరాజ్ స్టేట్ కమిషనర్ కృష్ణ చైతన్యకు వినతి పత్రం అందజేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం

విద్యార్థులకు కంప్యూటర్‌పై అవగాహన కల్పిస్తున్న నాగేంద్ర

ప్రజాశక్తి-చిలమత్తూరు

విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరమని స్థానిక శ్రీపొట్టి శ్రీరాములు జడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఎల్.వివేకానందమూర్తి తెలిపారు. కంప్యూటర్‌పై పరిజ్ఞానం కల్పించడానికి శుక్రవారం 9, 10 తరగతుల విద్యార్థులను మండలంలోని గ్లోబల్ కంప్యూటర్ ఇనిస్టిట్యూట్‌లో ఇండస్ట్రియల్ విజిట్‌కు తీసుకెళ్లారు. హెచ్ఎం మాట్లాడుతూ కంప్యూటర్‌పై పట్టు ఉంటే ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ప్రతి విద్యార్థి కంప్యూటర్‌పై అవగాహన పెంచుకోవాలని ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ నాగేంద్ర సూచించారు. కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మైనారిటీ విద్యార్థులకు డీఎస్సీ ఉచిత కోచింగ్

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

డీఎస్సీ పరీక్షలకు సన్నద్ధమయ్యే జిల్లాలోని మైనారిటీ విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జి.రామసుబ్బారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ముస్లింలు, క్రైస్తవులు(బిసి–సి), సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీ, తదితరుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 0866–2970567లో సంప్రదించాలన్నారు.

'ఆధార్'కు అధిక రుసుము చెల్లించొద్దు

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

ఆధార్‌లో మార్పుల కోసం ప్రభుత్వం నిర్దేశించిన రుసుమును మాత్రమే చెల్లించాలని జిల్లా ఆధార్ నోడల్ అధికారి సుధాకర్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో సూచించారు. ఆధార్ నమోదు, మార్పులను సచివాలయాలు, బ్యాంకులు, మీసేవా కేంద్రంలో చేసుకోవచ్చన్నారు. నిర్వాహకులు నిర్దేశిత రుసుం కంటే ఎక్కువగా అడిగితే 7981528287కు ఫిర్యాదు చేయాలన్నారు.

విద్యుత్ మీటర్ రీడర్లకు ఉద్యోగభద్రత కల్పించాలి

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

విద్యుత్ మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎపి విద్యుత్ మీటర్ రీడర్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎఐటియుసి ఆధ్వర్యంలో గణేష్ సర్కిల్ నుంచి విద్యుత్ ఎస్ఈ కార్యాలయం వరకూ ర్యాలీ చేపట్టి అక్కడ నిరసన తెలిపారు. ఎడిఎ రమాకాంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ కిరణ్‌కుమార్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల వేలాది మంది మీటర్ రీడర్స్ కుటుంబాలు రోడ్డున పడతారన్నారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, బాకాయి వేతనాలు చెల్లించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని కోరారు. అనంతరం విద్యుత్ ఎడిఎ రమాకాంత్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు షానవాజ్, కోశాధికారి దస్తగిరి, మీటర్ రీడర్స్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న విద్యుత్ మీటర్ రీడర్స్

వైసిపిని బలోపేతం చేద్దాం : ఉషశ్రీచరణ్

సిఎం సహాయ నిధి చెక్కు అందజేస్తున్న మంత్రి సవిత

ప్రజాశక్తి-సోమందేపల్లి

వైసిపి బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షులు ఉషశ్రీచరణ్ సూచించారు. స్థానిక గీతానగర్‌లో శుక్రవారం నిర్వహించిన వైసిపి వార్డు సభ్యుల ఎన్నికకు ఆమె హాజరై మాట్లాడారు. వార్డ్ అధ్యక్షుడిగా గూడూరు రమేష్, ఉపాధ్యక్షుడిగా శివప్రసాద్, బిసి సెల్–ఆంజనేయులు, మైనార్టీ–కుళ్లాయప్ప, యూత్–పి.మురళి, సోషల్ మీడియా–పి.భాస్కర్, స్టూడెంట్ –శ్రీనిధి, చేనేత విభాగానికి రఘునాథరెడ్డిని నియమించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గజేంద్ర, టౌన్ కన్వీనర్ గోవిందమ్మగారి శ్రీనివాసులు, మాజీ సర్పంచి రమాకాంత్‌రెడ్డి, జడ్పిటిసి టిసి అశోక్, సర్పంచి కిష్టప్ప, పట్టణ ఉపాధ్యక్షులు మంజు, నాయకులు కలర్ ఫ్యాక్టరీ శ్రీనివాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు చేపట్టిన నాయకులు

నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-తనకల్లు

స్థానిక ఎమ్మార్సీ సెంటర్‌లో శుక్రవారం నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మురళీధర్‌రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యా యులకు రావాల్సిన డిఎలు ఇవ్వాలని, 117 జీవోను వెంటనే ఉపసంహరించాలని కోరారు. అనంతరం టీచర్స్‌తో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు చేయించారు. కార్యక్రమంలో ఎంఇఒ లలితమ్మ, కళ్యాణి, ఉపాధ్యాయులు శివశంకర్, రామచంద్ర, ప్రకాష్, మారుతిస్వామి పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధితో విద్యార్థిని మృతి

ప్రజాశక్తి-చిలమత్తూరు

మండలంలోని టేకులోడు గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న తన్విక(15) కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ శుక్రవారం మృతి చెందినట్లు ప్రిన్సిపల్ శోభారాణి తెలిపారు. అనారోగ్యంతో మొహం మొత్తం వాపు రావడంతో తన్వికను గత అక్టోబర్ 27వ తేదీ వారి అవ్వ తాతల వెంట ఇంటికి పంపామన్నారు. తన్వికను అనంతపురంలో ఓ వైద్యుడికి చూపించగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నట్లు తెలిపారని, పరిస్థితి విషమించడంతో నెల్లూరుకి సిఫారసు చేశారన్నారు. అక్కడ కూడా కోలుకునే అవకాశం లేదని చెప్పడంతో ఇంటికి తీసుకొచ్చేశారని, ఈ క్రమంలో శుక్రవారం ఇంట్లోనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారని ప్రిన్సిపల్ తెలిపారు. మంచి ప్రతిభ కల్గిన విద్యార్థిని అకాల మరణం కలిచివేసిందని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

అగ్నిప్రమాదంలో వృద్ధుడు..

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

మండలంలోని ఓబుళనాయనపల్లి గ్రామానికి చెందిన పోతులయ్య(72) అగ్ని ప్రమాదంలో మృతిచెందాడు. వివరాలు.. నడవలేని స్థితిలో మంచానికే పరిమితమైన పోతులయ్య వారింటి వద్ద ఉన్న కొట్టంలో ఉండేవాడు. శుక్రవారం బీడీ తాగి ఆర్పకుండా మంచం మీద పెట్టడం వల్ల ప్రమాదవశాత్తూ పరుపు, దుప్పట్లకు మంటలు వ్యాపించాయి. ఆ మంటల్లోనే పోతుల య్య తీవ్రంగా కాలిపోయి మృతిచెందాడు. పోతుల య్యకు ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. ప్రమాదంపై రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కర్నాటక మద్యం విక్రేత అరెస్టు

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

మండలంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న వారిపై ఎక్సైజ్ పోలీసులు దాడులు చేశారు. మండలంలోని ఏలుకుంట్ల గ్రామంలో దాసరి నాగరాజు ఇంట్లో సోదాలు చేసి 115 కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని అతడిని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సిఐ చంద్రమణి తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ నాగరాజు, చాంద్‌బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

'అపార్' ప్రకియను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-నంబులపూలకుంట

స్థానిక మానవ వనరుల కేంద్రంలో శుక్రవారం ఎంఇఒలు గోపాల్‌నాయక్, సుబ్బిరెడ్డి ఆధ్వర్యం లో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఎంఇఒ గోపాల్‌నాయక్ మాట్లాడుతూ 'మెగా పేరెంట్స్–టీచర్స్' కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 7వ తేదీ ప్రతి పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యనందించుటకు వారి సహాయ, సహకారాలు, సూచనలు తీసుకోవాలని సూచించారు. అలాగే అపార్ ఆన్‌లైన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో పలువురు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

కెజిబివిలో కంటి పరీక్షలు

ప్రజాశక్తి-నంబులపూలకుంట

స్థానిక కెజిబివిలో శుక్రవారం విద్యార్థినులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంఇఒ సుబ్బిరెడ్డి పరిశీలించారు. కంటిచూపులో లోపం ఉన్న విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలు అందజేస్తామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆప్తాల్మిక్ ఆఫీసర్ గణేష్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎఎస్ఒ రిహానా, ఆశా కార్యకర్తలు సునీత, నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి ఆలయ హుండీ లెక్కింపు

ప్రజాశక్తి-లేపాక్షి

స్థానిక దుర్గా వీరభద్రస్వామి ఆలయ హుండీని శుక్రవారం ఆలయ కమిటీ ఛైర్మన్ కరణం రమానందన్ సమక్షంలో లెక్కించారు. అందులో రూ. 7,71,527 ఉన్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ నరసింహసింగ్, ఈఓ నరసింహమూర్తి, సర్పంచి ఆదినారాయణ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

LOSS OF DOCUMENTS

I Suresh.P S/o P.Narasimhulu D.No.14/460-31-2, Weavers Colony, Kadiri,Sathya sai Dt.. AP-515591, Here with declare that I have lost original sale deed documents bearing no 3723/1995 at my house shifting, If any one found please contact above address .today onwards I used to certificates copies sale deed documents for my property transaction.If any one found and used that above original documents become illegal and void transaction and my self taking loan from "VERITAS FINANCE" Kadiri Branch by pledging my C/copy of sale deed Doc.No: 3723/1995.